
జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 3-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 327 పేజీలు: 4 వెల : రూ.7

# మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్‌ల.. దందా!



* అనధికార పర్మిట్ రూములకు ఎక్సైజ్ శాఖ అనుమతి
* పర్మిట్ రూమ్ పేరిట పరుగు.. ప్రభుత్వ ఆదాయానికి చెక్!
* రూ.5 లక్షల ఫీజు.. కానీ రూంలు ఫ్రీ!
* చూస్తూ వదిలేస్తున్న ఎక్సైజ్ అధికారులు
* 158 షాపులకు 158 రూములా? లెక్కల మాయలు!
* అధికార మౌనం.. మద్యం రూల్స్‌కి సమాధి
* పర్మిట్ రూంలతో బార్‌లకు నష్టం
* మద్యం పాలసీలో కాదేది అక్రమాలకు అనర్హం
* ప్రభుత్వానికి ఆదాయం కాదు.. పర్మిట్ వ్యాపారులకు లాభం

**శ్రీకాకుళం, మే 2 (వార్త):** మద్యం అమ్మకాల్లో ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే పేరు మీద, పర్మిట్ రూముల పేరుతో ఒక పెద్ద నాటకమే నడుస్తోంది. ఒక్కో షాపుకు రూ.5 లక్షల ఫీజు కట్టినవారికే అనుమతి ఉండాల్సిన ఈ పర్మిట్ రూములు, జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు చూస్తున్నా, చూసినట్లు లేకుండా మౌనం పాటిస్తుండటంతో మద్యం వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదంటే, నిబంధనలు పాటించని మద్యం వ్యాపారుల చేతుల్లో ప్రజల భద్రత కూడా ఊడిపోతోంది.

## రూపాయి కూడా చెల్లించడంలేదు!

పర్మిట్ రూమ్ అన్నదే ఓ స్పెషల్ అనుమతి. ఇది పొందాలంటే షాపుదారులు ప్రభుత్వానికి ఒక్కో షాపుకు రూ.5 లక్షలు చెల్లించాలి. కానీ జిల్లాలోని 158 మద్యం షాపుల్లో ఒక్కటీ అధికారికంగా పర్మిట్ రూమ్ అనుమతి తీసుకోలేదు. అయినా ఈ షాపులపై లేదా పక్కన, షెడ్లు, గోడలతో కట్టిన గదులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పాన్ బండ్ల రూపంలో పెద్దఎత్తున పర్మిట్ రూములు నడుస్తున్నాయి. అందులోనే కూర్చుని తాగుతున్నారు. టేబుళ్లు, కుర్చీలు, బక్కెట్ వాటర్, గ్లాస్‌లు అన్నీ సిద్ధంగా. కానీ ఎక్కడా అధికారిక గుర్తింపులేదంటే నమ్మశక్యంగా ఉండదేమో, కానీ నిజం ఇది. పీఎన్ కాలనీ, ఫారెస్ట్ ఆఫీస్ సమీపం, ఇంకా నగరంలోని ప్రధాన కూడళ్ళలో ఇదే దృశ్యం.

## ఎక్సైజ్ శాఖ స్పందించదా? :

ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాన్ని వ్యాపారులు స్వంత లాభాలకు వాడుకుంటుంటే, ఎక్సైజ్ అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? అనధికారిక రూములు నడుస్తున్నాయన్న విషయాన్ని తెలిసే తెలీనట్లు వదిలేస్తున్నారు. కొన్ని చోట్ల వీటిని చూస్తూ తిరిగినా, ఒక్క కేసూ నమోదు చేయడం లేదు. అదే అధికారులు మాట్లాడుతూ %-% "పర్మిట్ రూమ్‌లు లేకుండా తాగితే నేరమే. దొరికితే కేసులు పెడతాం..." అని చెబుతారు.

## ఆదాయం ముసుగులో..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మద్యం షాపులన్నింటినీ ప్రైవేటు చేతులకు అప్పగించింది. ఆదాయం పెంచేందుకు ఇప్పుడు పర్మిట్ రూములకు అనుమతుల ప్రక్రియను సిద్ధం చేస్తోంది. మొత్తం 158 షాపులకు అనుమతిస్తే, ఏడాదికి రూ.8 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని లెక్కలు వేస్తోంది. కానీ ముందే అనధికారికంగా నడుస్తున్న రూములను నిబంధనల పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన మాత్రం కనిపించడంలేదు.

## బార్ షాపులకు నష్టం..

పర్మిట్ రూములు పెరగడంతో బార్ షాపుల వ్యాపారం తగ్గిపోతుంది. ఇప్పటికే జిల్లాలో ఉన్న 26 బార్ షాపుల్లో 3 మూతపడ్డాయి. పర్మిట్ రూముల్ని చౌకగా మద్యం తీసుకొని అక్కడే తాగే వేదికగా మార్చేయడంతో, ఎక్కువ ధరలు, సర్వీస్ ఛార్జీలు వసూలు చేసే బార్ షాపులకు కస్టమర్లు రావడం తగ్గిపోతోంది.

## నడిరోడ్డు మీదే విచ్చలవిడిగా.. తాగించేస్తున్నారు!

ప్రభుత్వం పెట్టిన షరతులు, నిబంధనలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయి. అనుమతి లేకుండా రూములు నడిపినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారుల మౌన సమ్మతితో రెచ్చిపోయిన వ్యాపారులు, మద్యం తాగుతున్న ఖాతాదారులే నిబంధనలకు తిరుగుబాటు చేస్తున్న పరిస్థితి.

## ఇప్పటికైనా... ప్రభుత్వం స్పందించాలి!

అనధికారిక పర్మిట్ రూములపై విచారణ జరిపించాలి. ఎక్సైజ్ శాఖను కట్టుదిట్టం చేయాలి. చెల్లించాల్సిన రూ.5 లక్షల ఫీజును వసూలు చేయాలి. బహిరంగ తాగుడు, లూజ్ అమ్మకాలపై దాడులు నిర్వహించాలి. కానీ ఇవన్నీ జరుగుతాయా.. అనేది వేచి చూడాలి.

# దేవుని విగ్రహాలు ధ్వంసం







**కొత్తూరు, మే 2 (వార్త):** జలుమూరు, శ్రీకాకుళంలో అన్యమత ప్రచార రాతలు ఘటన మరువకముందే జిల్లాలో మరో ఘటన కొత్తూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొత్తూరు గ్రామ పంచాయతీలో గల నేతాజీ నగర్ కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఉన్న దేవతల విగ్రహాలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. దీన్ని తెలుసుకున్న స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నేతాజీనగర్ కాలనీ నుంచి కొత్తూరు పోలీస్‌స్టేషన్ వరకూ ర్యాలీ చేశారు. అనంతరం ఎస్ఐ అహ్మద్ అలీకి ఫిర్యాదు చేశారు. దేవుని విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## తులసిగాం యువసేన ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం, మే 2(వార్త):** తులసిగాం గ్రామానికి చెందిన కృష్ణా బాడిత్యా గత కొంతకాలంగా చెత్త బండి నడుపుతూ జీవనం సాగిస్తున్నారు.. ఈమధ్య అనారోగ్యం భారిన పడ్డారు (లివర్ వ్యాధితో) నిరుపేద కుటుంబం కావడం తో వైద్యం చేసుకోవడానికి డబ్బులు లేక దాతల సహాయం కోరారు .ఈవిషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన తులసిగాం యువసేన ఫౌండేషన్ మరియు గ్రామ యువత 32,500రూపాయలు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు.

# నాన్ బెయిలబుల్ వారెంట్లు త్వరితగతిన అమలుచేయాలి

**-సమగ్రమైన దర్యాప్తుతో ప్రాపర్టీ కేసులు చేధించాలి**

**-పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా**

**-జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, మే 2(వార్త):** నిందితులపై పెండింగ్ ఉన్న ఎన్.బి.డబ్ల్యూపై దృష్టి పెట్టి త్వరితగతిన అమలు చేయాలి అని,సమగ్రమైన దర్యాప్తు తో ప్రాపర్టీ కేసులు ఛేధించాలి అని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులును ఆదేశించారు.శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ జిల్లాలో గల డీఎస్పీలు,సిఐ,ఎస్ఐ పోలీసు అధికారులు తో పెండింగ్ ఎన్.బి.డబ్ల్యూ అమలు ,(ప్రాపర్టీ కేసులు) చైన్ స్నాచింగ్,వాహనాల తెఫ్ట్ ఆలయాలు దొంగతనాలు, పగటి పూట,రాత్రి సమయంలో జరిగే ఆస్తి నేరాలు,దర్యాప్తు పై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు ముఖ్యమైన అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పలు కేసులలో ముద్దాయిలు ఉన్న వ్యక్తులు పై కోర్టు వారు జారీ చేసిన ఎన్.బి.డబ్ల్యూ ను పోలీస్ స్టేషన్ లా వారిగా ఎన్.బి. డబ్ల్యూ పెండింగ్,వాటి వివరాలు,పెండింగ్ నకు గల కారణాలు,ఎన్.బి.డబ్ల్యూ అమలు చేసేందుకు చేసిన ప్రయత్నం,ప్రగతి తదితర అంశాలపై పూర్తి స్థాయిలో ఆరా తీసి పెండింగ్ ఎన్.బి.డబ్ల్యూ త్వరితగతిన అమలు చేయాలి అని జిల్లా ఎస్పీ సూచించారు.క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్,శారీరక దాడులు,ఎస్సీ,ఎస్టీ,పోక్సో వంటి కేసులలో నిర్ణీత సమయంలో ఏ వ్యక్తులు పై ఎన్.బి.డబ్ల్యూ ఉన్నాయని గుర్తించి సదురు ఎన్.బి.డబ్ల్యూ దారులు వ్యక్తిగత వివరాలు, చిరునామా, ఇతర ఆధారాలు బట్టి గుర్తించి కోర్టులో హాజరుపరచాలని సూచించారు. పోలీసు స్టేషన్ వారి ఎన్.బి.డబ్ల్యూ సంఖ్య తగ్గించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు ద్వారా జిల్లా, రాష్ట్ర పరిధిలో ఎన్.బి.డబ్ల్యూ ను ఎగ్జిక్యూటివ్ చేయాలని ఆదేశించారు.సమగ్రమైన దర్యాప్తు తో ప్రాపర్టీ కేసులు త్వరితగతిన ఛేధించి,కేసు ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు దిశ నిర్దేశాలు చేశారు.ప్రాపర్టీ గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులు నమోదు దర్యాప్తు పెండింగ్, కేసుల దర్యాప్తులో సాధించిన ప్రగతి,ముద్దాయిల అరెస్టు మొదలైన అంశాలు గూర్చి ఎస్పి ఆరా తీసి, అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పురోగతి సాధించాలని అన్నారు.నేర ప్రవృత్తి, తరహా, విధానం బట్టి నేరస్తులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా దర్యాప్తు చేపట్టి, ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ తెలిపారు ప్రత్యేక బృందాలు తో పాత నేరస్తులు,అనుమానిత వ్యక్తులు వారి జీవన విధానం, కదలికలు పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ నందు జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ తోపాటు డిసిఆర్బి సిఐ శ్రీనివాసరావు, ఎస్సై లు కోటేశ్వర రావు, నేతాజీ,పాల్గొన్నగా జిల్లాలో డీఎస్పీలు సిఐలు, ఎస్సైలు వారి వారి పోలీసు స్టేషన్లు, కార్యాలయాలు నుంచి వర్చువల్ ద్వారా పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మందస, మే 2(వార్త):** మందస మండలంలోని సొండిపూడి, మూలిపాడు పంచాయతీలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అధ్యక్షతన పార్టీ సంస్థ గత ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్యోధన మాట్లాడుతూ పార్టీ సంస్థ గత ఎన్నికల నియామకం, విధి విధానాలు ఎన్నికల ప్రక్రియ పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించాలని, పార్టీ కోసం సమయం కేటాయించి పనిచేసి మరింత బలోపేతం చేయాలని కోరారు. కమిటీ లో వయస్సు, కులముతో పాటు మహిళలు,యువతకు సమాన ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. సొండిపూడి పంచాయతీ అధ్యక్ష, కార్యదర్శులుగా మిస్క గణపతి, మామిడి కళ్యాణ్ లను, మూలిపాడు పంచాయతీ అధ్యక్ష కార్యదర్శులుగా కొనారి కాళిదాసు, కొండపల్లి నరేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో మండల పార్టీ అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తమిరి భాస్కరరావు, డుంకురు తిరుపతి, రట్టి లింగరాజు, రాజాన మహేష్, తమ్మినేని ధనుంజయ, మంగళపాత్రో, బేసి ఈశ్వరరావు, గువ్వాడ లక్ష్మీనారాయణ, ఆయా గ్రామ పంచాయతీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

**-ప్రధానోపాధ్యాయుడు ఎస్.గణేశ్వరరావు**

**మందస, మే 2(వార్త):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ, పాటవాలు చూపుతున్నారని మందస మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్.గణేశ్వరరావు అన్నారు. విద్యార్థులను చేర్పించే కార్యక్రమం లో భాగంగా కొత్తపల్లి, అనంతపురం, ముకుందపురం గ్రామాల్లో స్థానిక పెద్దలు, పీఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులతో కలసి పర్యటించి, విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అద్భుతాలు సాధిస్తున్నారన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలే నిదర్శనమన్నారు. అన్ని విధాలుగా నాణ్యమైన విద్యను అందిస్తున్న స్థానిక కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రతీ ఏటా ఎస్ఎస్సీ విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహణ, ఎన్ఎంఎంఎస్, క్విజ్ పోటీలు, ఏపీఆర్జెసీ, పోలిసెట్ తదితర పోటీ పరీక్షలకు స్థానిక ఉపాధ్యాయులు తో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. స్థానిక పెద్దలు, ఉద్యోగులు సహకారంతో విధార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా ఇవ్వడం జరుగుతోందఅన్నారు. కార్యక్రమంలో స్థానిక పీఎంసీ చైర్పర్సన్ ప్రతినిధి కె.తిరుపతి, ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, ఎస్.కిరణ్ కుమార్, ఎం.చిత్రసేను, బి.రమేష్, స్థానిక పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నైరా కళాశాలలో రక్తదాన శిబిరం

**శ్రీకాకుళం, మే 2(వార్త):** వ్యవసాయ కళాశాల నైరా ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కాలేజీ అసోసియేట్ డీన్ భరతలక్ష్మి ప్రారంభించారు. సుమారు 90 మంది వలంటీర్స్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానంతో ఆరోగ్యం మెరుగవ్వడమే గాక, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవాళ్లకు సాయం చేసిన భాగ్యం కలుగుతుందన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. దాతలను కళాశాల అసోసియేట్ డీన్ అభినందించి ప్రశంసాపత్రం, పతకాలను అందించారు. కార్యక్రమంలో కాలేజ్ స్టాఫ్ శ్రీనివాస్ రావు, సూర్యనారాయణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత చైతన్య, గోవిందరావు, స్పందన, కళాశాల ప్రొఫెసర్లు, వలంటీర్స్ పాల్గొన్నారు.

## వన్ దన్ వికాస కేంద్రం ద్వారా జీడి పిక్కల సేకరణ



**మందస, మే 2(వార్త):** ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో వారి పంటలను ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేసుకోవడానికి మంజూరు చేసిన వన్ దన్ వికాస కేంద్రం ద్వారా జీడి పిక్కల సేకరణ కోసం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వెలుగు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నట్లు వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. కొండలోగాం పంచాయతీలో గల పట్టులోగాం గ్రామంలో ఇంటింటికి వెళ్లి జీడి రైతులందరినీ సమావేశపరిచి అవగాహన కల్పించారు. జీడి పంటతోపాటు వారు ఉత్పత్తి చేసిన చిరుధాన్యాలకు కూడా పలవరైజ్డ్ మిషన్స్ మంజూరు చేసి రాగి పిండిని ఉత్పత్తి చేసి ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యంతో మార్కెటింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్లాస్టర్ కోఆర్డినేటర్స్ స్వామినాయుడు, ముఖలింగం, తారక మోహన్, బాలకృష్ణ, మంగమ్మ, మీనాక్షి, వీడీవీకే ప్రతినిధులు దాలమ్మ పాల్గొన్నారు.

## జోహార్‌ఖాన్‌కు జాతీయ ఆఫీసు బేరర్ అవార్డు



**ఇచ్ఛాపురం, మే 2(వార్త):** జ్ఞానభారతి సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్రటరీ జోహార్ ఖాన్‌కు జాతీయ అవార్డు లభించింది. సిబిఎస్ఈ మైక్రోసాఫ్ట్ హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్ స్థాపనకు చేసిన కృషికిగాను, కార్టర్ బ్లాంచ్ జాతీయ ఆఫీస్ బేరర్‌గా పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్‌కి ప్రత్యేక అవార్డు లభించింది. రానున్న నూతన సాంకేతిక విప్లవంతో కూడిన యుగానికి అనుగుణంగా విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందుకు జి 20 దేశాలలో హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో 986 జిల్లాల్లో ప్రతీ జిల్లాకు సీబీఎస్ఈ పాఠశాలలను ఎంపిక చేశారు. మైక్రోసాఫ్ట్ గ్లోబల్ ట్రైనర్ అయిన మైక్రోసాఫ్ట్ కార్టే బ్లాంచ్ హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్స్ ను ఏర్పాటు చేశారు. అందులో భారతదేశంలో 50 పైలట్ పాఠశాలల్లో ఈ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయగా, అందులో జ్ఞాన భారతి పాఠశాల కూడా ఒకటి కావ డం ఇటు ఉత్తరాంధ్రకు, అటు ఉత్కలాంధ్రకు దక్కిన ప్రత్యేక గౌరవం. గత రెండేళ్లుగా పాఠశాలలో హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి.టాగ్ కార్టే బ్లాంచ్ వారు నిరంతరంగా అందిస్తున్న శిక్షణకు పాఠశాల యాజమాన్యంతో పాటు సిబ్బంది కూడా ఉత్సాహంగా హాజరవుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో జెన్ ఫోరం ఎడ్ – కంక్లేవ్ –2025 ఇటీవలే బెంగళూరులో జరిగింది. ఈ సదస్సులో కార్టే బ్లాంచ్ ప్రతినిధులు జోహార్ ఖాన్ కు మైక్రోసాఫ్ట్ కార్టే బ్లాంచ్ రీజియన్ 7 సి ఎల్ సి ఆఫీస్ బేరర్ జాతీయ అవార్డు– 2025' అందించారు.మైక్రోసాఫ్ట్ కార్టే బ్లాంచ్ నూతన యుగం విద్యా లక్ష్యాలను, ఆశయాలను డిజిటల్, కృత్రిమ మేధ విద్యను ముందుకు తీసుకెళ్ల డంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నందుకు జోహార్ ఖాన్ ని ప్రత్యేకంగా అభినందించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జూన్ 12 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి




**ఇచ్ఛాపురం, మే 2(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3 లక్షల ఇళ్లు జూన్ 12 నాటికి పూర్తి చేయవలసి ఉన్నది. కావున ఇచ్ఛాపురం అర్బన్ వార్డ్ అమెనిటీస్ సెక్రెటరీలు, రూరల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం నకు హౌసింగ్ డి.ఈ.ఈ వి.సత్యాజీ, ఈ.ఈ వి.నరసింగరావు, రూరల్ హౌసింగ్ ఏఈ ఏ విశ్వనాధ్, అర్బన్ ఏఈ వీయం ప్రసాద్ హాజరయ్యారు.



## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**పలాస, మే 2(వార్త):** కిశోరి వికాసం వేసవి శిక్షణా సద్వినియోగం చేసుకోవాలని సిడిపివో కే పార్వతి అన్నారు. శుక్రవారం మొగిలిపాడు అంగన్వాడి కేంద్రంలో వేసవి శిక్షణ కార్యక్రమాన్ని బాలికల తల్లిదండ్రులతో సమావేశం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం లక్ష్యాలు నిర్ధారించుకోవడం అని అన్నారు.రుతుక్రమం పరిశుభ్రత మరియు లైంగిక విద్యపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.పునరుత్పత్తి ఆరోగ్యం- బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు వివరించారు. బాల రక్షణ ఫోక్స చట్టాలపై అవగాహన కల్పించారు.కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.బాల్య వివాహాలు వలన కలిగే దుష్ప్రభావాలు వివారణ చర్యలు వివరించారు.ఆడపిల్లల పట్ల లింగ వివక్ష మరియు అసమానతలు నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కే జ్యోతి, పి నీలవేణి, బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు ఎంపికైన పంజా వీధి విద్యార్థులు




**ఇచ్ఛాపురం, మే 2(వార్త):** మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, పంజా వీది విద్యార్థులు, మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష లో సత్తా చాటారు, కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయులు మార్గ దర్శకత, పర్యవేక్షణ ఫలితంగ ,ఈ గొప్ప విజయాన్ని సాదించారని,ఈ విజయం కుటుంబ నికి, పాఠశాల కు గర్వకారణం, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పిల్లలు కు, ఉపాధ్యాయులు కు అభినందనలు తెలిపారు ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, నవోదయ,సైనిక స్కూల్, మోడల్ స్కూల్ వంటి ఎంట్రన్స్ ఎగ్జామ్ లకు, ప్రత్యేక శ్రద్ధ తో తర్ఫీదు ఇచ్చి, ప్రిపేర్ చెయ్యటం అవుతుందని తెలియజేసారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష లో ఉత్తీర్ణులైన వారుఉప్పాడ.కుసుమ-82రత్నాల.లిజ-80బోద.ప్రణతి-66బి.జస్వంత్ 64ఉలాసి.తేజ-53సాయి కృష్ణ -45 ఇసురు.ధనలక్మి-42ఆర్.వినయ్-42గుజ్జు.జీవన్ రెడ్డి -41 తదితరులు ఉన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నాం

**పలాస, మే 2(వార్త):** స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలాస వద్ద స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కొరకు ఇటీవల ప్రజా ప్రతినిధుల నుండి, ప్రజల నుండి వచ్చిన పలు విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలాస వద్ద అత్యధిక రద్దీ దృష్ట్యా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడానికి గాను మున్సిపల్ సాధారణ నిధులతో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. గౌరవ చైర్ పర్సన్ బల్ల గిరిబాబు ఆధ్వర్యంలో వేయించుట జరిగినది. ఇందిరా చౌక్ వద్ద బీటి రోడ్ ప్యాచ్ వర్క్, పలాస జీడిపిక్క సెంటర్ వద్ద బీటి రోడ్ ప్యాచ్ వర్క్, అక్కుపల్లి జంక్షన్ వద్ద కూడా స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బోరు బీచ్ ఫెస్టివల్‌లోని పారిశుధ్య పనులు పలాస మున్సిపల్ కమిషనర్ పర్య వేక్షించారు.



# సమస్యలు పరిష్కరించండి మహాప్రభో

**-కమిషనర్‌కు మొర పెట్టుకున్న వైసీపీ నేతలు**



**పలాస, మే 2(వార్త):** సమస్యలు పరిష్కరించం డంటూ పట్టణ వైసీపీ నాయకులు పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావుకు మొరపెట్టుకు న్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులో ఉన్న ప్రధానమైన సమస్యలపైన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపీ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్.. కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.మున్సిపాలిటీ వివిధ వార్డుల పరిధిలో డ్రైనేజీలో, రోడ్లు పక్కన చెత్త పెరుకుపోవడం చెత్త నుంచి దుర్గంధం వ్యాప్తిచెంది, దోమలు వృద్ధి చెంది అవి ప్రజలకు కుట్టడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, మున్సిపాలిటీ పరిధి వివిధ వార్డులో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలు రాక,పోకల సమయంలో ముఖ్యంగా పిల్లలు పాఠశాలలకు వెళ్ళే టప్పుడు, వచ్చే సమయంలో వెంబడిస్తూ గాయపరు స్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు వినియోగం విరివిగా జరుగుతుందని, ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన తరువాత ఎక్కడకక్కడ పడివేయడం వలన ప్లాస్టిక్ కవర్లు నేలపైన పేరుకుపోయి భూమిలోకి నీరు ఇంక కుండా అడ్డంకిగా మారుతున్నాయని, వాటి వల్ల పర్యావరణకు ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక తక్షణమే పై సమస్యలు పైన సరైన చర్యలు తీసుకొని ప్రజారోగ్యం కాపాడాలని చూచించడం జరిగింది. ఇందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బగాది సింహాచలం, నెయ్యల శివ, తలగాన కిషోర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మహిళలకు జీవనోపాధి




**మందస, మే 2(వార్త):** స్వయం ఉపాధితో మహిళలకు జీవనోపాధి కలుగుతుందని ఎంపీడీఓ నడిమింటి రమేష్ నాయుడు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భావన దుర్యోదన, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి తాతారావు అన్నారు. మందసలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంను వారు ప్రారంభించారు. అనంతం వారు మాట్లాడుతూ మహిళలలో ఇటువంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు ఆత్మవిశ్వాసం పెంచుతాయని, మహిళలు టైలరింగ్ లో నైపుణ్యం నేర్చుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నవారికి ఈ శిక్షణ కొత్త జీవనోపాధిని అందిస్తోందన్నారు. ఈ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంను సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో 90రోజులు నిర్వహించబడుతుందని, ఆర్గనైజషన్ జిల్లా కోఆర్డినేటర్ మెట్ట చంద్రశేఖర్ తెలిపారు. శిక్షణా కేంద్రంను ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్ లలో జరుగుతుందని, ఇద్దరు ట్రైనర్ లు ఉంటారని, పెషియల్ యాప్ ద్వారా హాజరు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో లబ్బ రుద్రయ్య, మండల లచ్చయ్య, రాజాన మహేష్, దుంకురు తిరుపతి, రట్టి లింగ రాజు, తమిరియా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలి

**-ఆపరేషన్ కగారును ఆపి**

**కాల్పుల విరమణ ప్రకటించాలి**

**-పలాస ధర్నాలో సీపీఐ (ఎం-ఎల్)**

**న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ డిమాండ్**

**-పలు వామపక్ష ప్రజా సంఘాల సంఘీభావం**




**పలాస, మే 2(వార్త):** ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న నరమేధాన్ని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ హత్యాకాండలో మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీలు దాదాపు 400 మంది ఈ సంవత్సరమే చనిపోయారు. ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వాన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న చట్టాల నిబంధనలను కానీ సాయుధ ఘర్షణలకు సంబంధించిన నియమాలు కానీ ఏమాత్రం పట్టించుకోకుండా మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను భౌతికంగా నిర్మూలించే కార్యక్రమాన్ని చేపట్టిందని తక్షణమే మోడీ ప్రభుత్వం సిపిఐ (మావోయిస్టు) పార్టీతో బేషరతుగా శాంతి చర్చలను జరపాలనీ ఆపరేషన్ కగారును ఆపి కాల్పులు విరమణను ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ యం.యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా న్యూడెమోక్రసీ నిర్వహించిన ధర్నాకు ప్రకాష్ అధ్యక్షత వహించి మాట్లాడారు.ఆదివాసీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసులను గురించి ఏమాత్రం పట్టించుకోకుండా నిరంకుశంగా వారిని కూడా హతమరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చతిస్ఘడ్, తెలంగాణ సరిహద్దులలో ఉన్న కర్రెగుట్ట కొండల్ని పారా మిలటరీ బలగాలతో చుట్టివేయడం పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తోందనీ ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఉన్నట్టుగా తెలుస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను చంపే లక్ష్యంగా భారీ స్థాయిలో సాయుధ బలగాలను కేంద్రీకరించటం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలోని మావోయిస్టు పార్టీ నాయకులను నిర్మూలించడానికి ఏప్రిల్ 21 నుండి భద్రతా బలగాల దాడిని ప్రారంభించిందని అన్నారు. న్యూడెమోక్రసీ జిల్లా సహాయకార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ శాంతి చర్చలకు తమ సంసిద్ధతను తెలియజేస్తూ చేసిన ప్రకటనను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆహ్వానిస్తోందన్నారు.ఏప్రిల్ 24న కూడా తిరిగి ఇదే విధమైన ప్రకటనను ఆ పార్టీ పునరుద్ఘాటించడం జరిగిందనీ మావోయిస్టు నాయకులు కూడా కాల్పుల విరమణను ఏకపక్షంగా ప్రకటించారని వివరించారు. సాయుధ చర్యలు లేకుండా చేయటానికి సిపిఐ మావోయిస్టు పార్టీ నిర్ణయానికి ప్రతిస్పందనగా ప్రభుత్వం వెంటనే కాల్పులు విరమణ ప్రకటించాలనీ ప్రభుత్వం సిపిఐ మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలను వెంటనే మొదలు పెట్టాలనీ ఆపరేషన్ కగారని వెంటనే ఆపేయాలనీ కోరారు. ఈ ధర్నాలో సిపిఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శితాండ్ర ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావుతో పాటు పలు వామపక్ష ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. లిబరేషన్ జిల్లా నాయకులు మద్దెల రామారావు , సిపిఐ పలాస నియోజకవర్గ కార్యదర్శి చాపర వేణు , ప్రజా కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొర్రాయి నీలకంఠం, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ రావు, పికేఎస్ జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు, సామాజిక కార్యకర్త పోతనపల్లి అరుణ పాల్గొని సందేశాలనిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, వంకల పాపయ్య, మామిడి భీమారావు, రాపాక మాధవరావు, జడ్డే అప్పయ్య, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఐ ఎఫ్ టి యు నాయకులు బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, అరుణోదయ జిల్లా నాయకులు యస్. రామారావు, చలపతి, ఆదివాసీ సంఘం నాయకులు సవర బంగ్లా కుమార్, సవర సోమేశు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందజేయాలి



**ఇచ్ఛాపురం, మే2(వార్త):** ఇచ్ఛాపురం ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల 260 అంగన్వాడీ కేంద్రాలలో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా శుక్రవారం 15 నుండీ 18 సంవత్సరాల కిషోరీ బాలలికాలకు సమావే శం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్, ఐదు గురు గ్రామ స్థాయి కిషోర వికాసం కమిటీ సభ్యు లుగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. కిషోరీ బాలికలు పరిచయాలు, సమావేశం లో చర్చించుకోబోయే విషయాల గూర్చి పరిచయం చేయడం జరిగింది . ఈ సమావేశం లో ఆరోగ్య సిబ్బంది , సూపర్వైసోర్స్. సుజాత, నీలవేణి, లక్ష్మి, పల్లవి, పుష్పలత, . కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహడపల్లి ఉపాధ్యాయుల ఉదారత



**మందస, మే 2(వార్త):** సామాజిక కార్యక్రమాల్లో మందస మండలంలోని ఉద్దాన గ్రామమైన బహడపల్లి ఎల్లప్పుడూ ముందుంటుంది. దీనిలో భాగంగా బహడపల్లి గ్రామ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సహకారంతో 30రోజులు పాటు వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. 60 మంది విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరానికి హాజరయ్యారు. గ్రామ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులైన సాలిన రామారావు(కెమిస్ట్రీ), దాసరి ఈశ్వరరావు(ఫిజిక్స్) క్లాసులు చెప్పారు. వారితో పాటు పసుపురెడ్డి కాంతారావు, సాలిన శ్రీహర్ష, శాలిన శిరీష మాథ్స్ క్లాసెస్ తీసుకున్నారు. 30రోజుల కార్యక్రమం అనంతరం టాలెంట్ టెస్ట్ నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని, మేథ్స్, సైన్స్ లోన బేసిక్స్ నేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీనివాస్ కోరారు. 15మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు బహడపల్లిలో జరుగుతున్నటువంటి వేసవి శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు క్లాసులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసినందుకు గ్రామ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిసర గ్రామ విద్యార్థులు కూడా ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు గ్రామ అభివృద్ధి సంఘం ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సాలిన ఉమాపతి, ఎక్స్ ఎంపీటీసీ సభ్యుడు సాలిన మాధవరావు, క్యాషియర్ రాపాక కేశవరావు, సాలిన జానకిరావు, కర్రి లక్ష్మినారాయణ, దేవరాజు, జోగారావు, ఉపాధ్యాయులు సార భాస్కరరావు, కుత్తుమ్ ప్రకాష్ రావు, సాలిన శ్రీహర్ష, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక అర్జీలకు ప్రాధాన్యత

**-జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి**

**పలాస, మే 2(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషను లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజలు వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ లో వచ్చే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక ద్వారా పంపించాలని ఆయన తెలిపారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల



ప్రజలు ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి కోరారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటం



**మందస, మే 2(వార్త):** మందస మండలాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి పోరాటం అవసరమని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని కొండలోగాం పంచాయతీ ఇంద్రాడివీధి గ్రామంలో గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు చైతన్యవంతులు కావాలని, హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. గిరిజన గ్రామాల్లో గిరిజనేతరులు, భూములు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. గిరిజనులపై అక్రమ సారా కేసులను బనాయించడాన్ని ఆయన తప్పు పట్టారు. నాటు సారా అమ్మకాలు చేయని గిరిజనులపై ఎక్సైజ్ శాఖ చట్ట వ్యతిరేకంగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. నూతన సంఘం ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిల్లాలో భౌగోళిక పరిధిలో ఉండే కులాలు సమస్యలపై ఆదివాసుల కాంపీటేసన్ ఎగ్జామ్స్ డీఎస్సీ(ఎస్టీ) స్పెషల్ రిక్రూట్మెంట్ చేయాలన్నారు. ప్రతీ గ్రామానికి తాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు కె.వి.జగన్నాధరావు, శ్రీకాకుళం జిల్లా మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి సవరణ నారాయణరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు కోనేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీల విజేత సూది కొండ

**పలాస, మే 2(వార్త):** పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పెంటిబద్ర క్రికెట్ గ్రౌండ్లో గత వారం రోజులుగా జరుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం ఫైనల్ మాచ్ నిర్వహించారు ఈ మ్యాచ్లో సూది కుండ జట్టు విజేతగా నిలిచింది .16 జట్లు ముఖ-ముఖిగా తలపడ్డ ఈ టోర్నమెంట్ లో ఫైనల్ కు సూదికొండ మరియు మోగిలిపాడు టీమ్స్ చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో మోగిలిపాడు పై సూదికొండ విజయం సాధించి విజేతగా నిలిచిన సూదికొండ టీమ్ మొదటి బహుమతి గెలుసుకుంది. ఫైనల్లో పరాజయం పొందింది మోగిలిపాడు ద్వితీయ బహుమతి సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో పలాస మండలం మాజీ ఎంపీపీ బత్తిన.హెమేశ్వరరావు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ, క్రికెట్ క్రీడాకారులు, స్థానిక యువత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్ ఆటవిడుపు



**సోంపేట, మే 2(వార్త):** రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో నిరంతరం బిజీగా ఉండే ఇచ్ఛాపురం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ బాబు శుక్రవారం బారువా బీచ్ లో బైక్ రైడ్ చేస్తూ కొంతసేపు కార్యకర్తలకు ఉత్సాహ పరిచారు .బారువ బీచ్ ఫెస్టివల్ ఈనెల 3 ,4 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం బీచ్ లో వివిధ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించేందుకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా నావెల్ కోస్టార్డ్స్ పర్యాటకులు కోసం తెచ్చిన మోటార్ బైకును కాసేపు డ్రైవ్ చేసి అక్కడ ఉన్న వారిని ఉత్సాపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా టిడిపి నాయకులు జీకే నాయుడు , మద్దిల నాగేశ్వరరావు, మద్దు కుమార్ ,చిత్రాడ శ్రీనివాసరావు, శేఖర్ తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం



**కొత్తూరు,మే 2 (వార్త):** కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో కొత్తపేట కాలనీలో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్నిప్రమాదంలో కోగాన పద్మ అనే మహిళ పురిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఆమె దాచిపెట్టుకున్న డబ్బులు, ఇంట్లో వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. సుమారు లక్ష రూపాయలు డబ్బులు కూడా పూర్తిగా కాలి పోయాయి. ఈ అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న కొత్తూరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు సంఘటన స్థలానికి చేరుకొని ఆమెను ఓదార్చి పదివేల రూపాయలు, ఒక బియ్యం ప్యాకెట్ ఇచ్చి ఆదుకున్నారు. వీరితో పాటు కొత్తూరు మాజీ ఎంపిటిసి లోతుగడ్డ జనార్దన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్తూరు మండల వైసీపీ ఉపాధ్యక్షుడుగా ధర్మారావు



**కొత్తూరు,మే 2 (వార్త):** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి కొత్తూరు మండలం మెట్టూరు బిట్-2 సర్పంచ్ యర్లంకి ధర్మారావుకు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షునిగా శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్తూరు మండలం వైసిపి నేత, పిఏసియస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, యర్లంకి ధర్మారావుకు అభినందించారు. మెట్టూరు బిట్ -2 నుంచి ధర్మారావుకు పదవి ఇవ్వడం పట్ల మండల వైస్సార్సీపీ నాయకులు, స్థానికులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546